## బూరుగుపూడి గ్రామంలో పీ.ఎం. సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన..





- ఎస్ సి, ఎస్ టీ విద్యుత్ వినియోగదారులకు ఉచిత సోలార్ కలెక్షన్..
- మొదటి విడతలో 2883 సోలార్ విద్యుత్ కనెక్షన్లను మంజూరు
- ఎమ్మెల్యే బత్తుల, తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు బొడ్డు ప్రారంభించారు..

**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 9:** రాజానగరం నియోజకవర్గ కోరుకొండ మండలం, బూరుగుపూడి గ్రామం లో ఎస్ సి /ఎస్ టీ విద్యుత్ వినియోగదారులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పీ.ఎం. సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఉచిత సోలార్ విద్యుత్ రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రారంభించారు.రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడతలో 2883 సోలార్ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ మోడ్ పద్ధతిలో నిర్వహించబడుతుంది. దీని ద్వారా లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థల సమన్వయంతో సోలార్ వ్యవస్థలను అమర్చడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో అడపా శ్రీనివాస్, మామిడి నాగార్జున, ముని, రామారావు, కేశవరావు, అడపా వీరబాబు, రొంగల శ్రీను, పీత శ్రీను,అడ్డాల శ్రీను, అడ్డాల శివ,తదితరులు పాల్గొన్నారు

# పెన్ పవర్

పోలవరం - ఏలూరు

తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## గంగంపాలెం తిరుమలపాలెం అటవీ ప్రాంతంలో గౌర్రె గేది ( అడవి దున్న )ప్రత్యక్షం.....????



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 09:--** మండలంలోని రాజమహేంద్రవరం అటవీ రేంజ్ ( సూది కొండ పాత రేంజ్ పరిధి) అటవీ ప్రాంతమైన రంపై ఎర్రంపాలెం తిరుమలయ్యపాలెం గంగంపాలెం పరిసర ప్రాంతాల లో గౌర్ర గేదె ( అడవిదున్న ) సంచరిస్తున్నట్లు వదంతులు ఒక్కసారిగా హల్ చల్ చేస్తున్నాయి. సాయం సంధ్య వేళలో తిరుమలయపాలెం రంప ఎర్రం పాలెం అటవీ ప్రాంత రోడ్డులో ప్రత్యక్షమైనట్లు గంగంపాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి చూసినట్లు వదంతలు వినిపిస్తున్నాయి. ఈ అటవీ ప్రాంతంలో ఎప్పుడు కూడా అడవిదున్న ప్రత్యక్షమైన సందర్భాలు లేకపోవడంతో సమీప గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే గత నెల రోజులుగా పెద్దపులి సీతానగరం కోరుకొండ రాజానగరం తదితర ప్రాంతాల నుండి జనాలను భయభ్రాంతులకు గురిచేసిన పెద్ద పులి ఏజెన్సీ ప్రాంతమైన పోలవరం జిల్లా కాకినాడ జిల్లాలలో ఎప్పటికీ ఆ పెద్దపులి సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది తాజాగా దేవీపట్నం మండలం సమీపంలోని రామదుర్గం కొండపై శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు కనిపించడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమై ప్రజలకు ఏ విధమైన హాని జరగకుండా పోలవరం అభయారణ్యాల్లోనికి దారి మళ్లించినట్లు తెలుస్తుంది ఈ పెద్దపులి బయోనుండి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజల కోలుకునే లోపే గోకవరం మండలంలో గంగంపాలెం తిమ్మపాలెం రాంప్రయారం పాలెం గ్రామాల మధ్య అడవి దున్న గేదె కనిపించిందంటూ వదంతులు రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు అయితే ఈ అడవి దున్నపై వస్తున్న ప్రసారాన్ని సంబంధిత అటవీశాఖ రంప ఎర్రం పాలెం బిట్ అధికారి మనోహర్ ను ఫోన్లో వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఈరోజు అంతా అటవిశాఖ ముఖ్య సమావేశంలో ఉన్నందున పూర్తి సమాచారం లేదని కానీ దానిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని ఆయన వివరించారు.

## ఆర్.అండ్.ఆర్.కమిషనర్,ను కలసిన నిర్వాసితులు



-టిడిపిపార్టీ మండలఅధ్యక్షులు బొర్రా నరేష్,

-వి.ఆర్.పురం బి.సి.కాలనీ,నిర్వాసితులు

వి.ఆర్.పురం

**పెన్.పవర్.ఏప్రిల్,9:**తెలుగుదేశంపార్టీ మండలఅధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,వాణిజ్య విభాగంఅధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్,రావు,ఆద్వర్యంలోవి.ఆర్.పురం బి.సి.కాలనీ, నిర్వాసితులు విజయవాడలోఆర్.అండ్.ఆర్.కమిష నర్,ప్రశాంతిను కలసి209గృహాలకు సంబంధించిన పేపరు నోటిఫికేషన్,ఇవ్వాలని,వినతిపత్రాన్నిఅందజే శారు.పైనతెలపబడిన సమస్య తోపాటు రామవరం 104గృహాలకు కూడా పేపర్,నోటి ఫికేషన్,ఇవ్వాలని, కోరారు.ఈ సమస్యపైవెంటనే స్పందించిన కమిషనర్, పోలవరం జాబితానుపరిశీలించిన వెంటనే పేపర్,నో టిఫికేషన్,విడుదల చేస్తానని,హామీ ఇవ్వడం జరిగిం దని,తెలుగుదేశంపార్టీ మండలఅధ్యక్షులు బొర్రా నరే ష్,కుమార్,వాణిజ్య విభాగంఅధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్,రావు,గురువారం ఒకప్రకటనలో మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాణిజ్యవిభాగంఅధ్య క్షులుబీరక సూ ర్య ప్రకాష్,రావు,బూత్ కన్వీనర్,శీలం కృష్ణ,టిడిపి ఎమ్మా ర్పీఎస్.నాయకులు బింగి విష్ణు, కృపారావు,బొడ్డు శంకర్,కోట్ల శ్రీనివాసరావు,తదిత రులుపాల్గొన్నారు.

## అడ్డతీగల మండలంలో 'పోషణ్ పక్వాడ' ప్రారంభం..



**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్ 09**: అడ్డతీగల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 8వ 'పోషణ్ పక్వాడ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అడ్డతీగల, ఎల్లవరం, దుప్పులపాలెం పీహెచ్సీలలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పి. క్రాంతి కుమారి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తూ, పిల్లల మొదటి 1000 రోజుల సంరక్షణ అత్యంత కీలకమని తెలిపారు. మొబైల్ వినియోగం వల్ల పిల్లల్లో సమస్యలు పెరుగుతున్నాయని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని సిడిపిఓ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన, దేవి ప్రియాంక, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగణనలో ఎన్యూమరేటర్లు కచ్చితత్వంతో వివరాలు నమోదు చేయాలి







– తహసిల్దార్ పూర్ణచంద్ర ప్రసాద్

**పెన్ పవర్, ఉంగుటూరు । ఏప్రిల్ 09:**జనగణన ప్రక్రియలో ఎన్యూమరేటర్లు అత్యంత కచ్చితత్వంతో వివరాలు సేకరించి నమోదు చేయాలని ఉంగుటూరు తహసిల్దార్ వై. పూర్ణచంద్ర ప్రసాద్ సూచించారు. మే 1 నుంచి గృహ జనగణన ప్రారంభం కానున్న నేపథ్యంలో జనగణన విధివిధానాలపై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.


2011 జనగణన ప్రకారం ఉంగుటూరు మండల జనాభా 80,722గా ఉండగా, ప్రస్తుతం 87,718 మంది జనాభాను గణన చేయాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు మండలంలోని 130 బ్లాకుల పరిధిలో 143 మంది ఎన్యూమరేటర్లు, 25 మంది సూపర్వైజర్లను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి బ్లాక్‌లో 120 నుంచి 200 కుటుంబాలను మ్యాపింగ్ చేసినట్లు వివరించారు.

జనగణనలో మొత్తం 33 అంశాలకు సంబంధించిన వివరాలను ఎలా నమోదు చేయాలి అనే అంశంపై శిక్షణ అందించామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలుగా తోట పోతురాజు, గుదే శ్రీనివాసరావులు వ్యవహరించారని అధికారులు తెలిపారు.

## జూన్,నెలలో ఆర్.అండ్.ఆర్.నగదుజమ్మ



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.9:**పోలవరం సర్వేలు జరిగి సుమారుఆరు సంవత్సరా లుకావస్తున్న మండలంలోని చొక్కనపల్లి,12మంది నిర్వాసితులకు ఆర్.అండ్.ఆర్. ప్యాకేజీ రాకపోవడం తోవై.సి.పి.మండల యువనాయకులు సోడిచిరంజీవి, ద్వారా నిర్వాసితులుగురువారం చింతూరు ఐ.టి.డి.ఏ. పి.ఓ.నుకలసి సమస్యలతోకూడిన వినతి పత్రాన్ని అంద జేశారు.వెంటనే చింతూరు ఐ.టి.డి.ఏ.పి.ఓ.స్పందిస్తూ పోలవరం నిర్వాసితులకుఆర్.అండ్.ఆర్.నగదు జూన్, నెలలో వారివారి ఎక్కాటులలో జమ్మకావడం జరుగు తుందని,హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్.అండ్. ఆర్.నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.





## లబ్బర్తిలో జల్ జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన



- రూ.69 లక్షలతో రక్షిత త్రాగునీటి ట్యాంక్ నిర్మాణం
- రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి

**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, ఏప్రిల్ 9:**గ్రామీణ ప్రజలకు నాణ్యమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామంలో జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న రక్షిత త్రాగునీటి ట్యాంక్ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, కూటమి నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 60 వేల లీటర్ల సామర్థ్యంతో ట్యాంక్ నిర్మించడంతో పాటు సుమారు 4 కిలోమీటర్ల పైప్‌లైన్, 223 కుళాయిలు, చేతిపంపు, మోటార్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రూ.69 లక్షల వ్యయంతో చేపట్టే ఈ పనులను ఆరు నెలల్లో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలో మిగిలిన మౌలిక వసతులను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ అధ్యక్షుడు ముప్పన కేశవ్, జనసేన మండల అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు, తహసిల్దార్ అల్లు సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సీతారామయ్యతో పాటు పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు ప్రారంభం






**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 9:** పిల్లల్లో మొబైల్, టివి వంటి స్క్రీన్ లను చూసే సమయాన్ని తగ్గించడం ఈ ఏడాది పోషణ్ పక్వాడ పక్షోత్సవాల ప్రధాన లక్ష్యమని సిడిపివో సుచరిత ఆదిలక్ష్మి అన్నారు. గురువారం మండలం లోని గంగవరం పిడతమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిఎస్ఎంఎంఏ (ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్) గర్భిణీలకు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో లక్ష్మణరావు గర్భిణీలను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లి మహిళ శిశు పోషణ, మూడు సంవత్సరాల లోపు పిల్లల్లో మేధాభివృద్ధి, ఆట ఆధారిత విద్య, పిల్లల్లో స్క్రీన్ టైం తగ్గించేందుకు గాను తల్లిదండ్రులు మరియు సమాజం పాత్ర, అంగన్వాడీ కోసం సమాజ మద్దతు సమీకరణ, పిల్లలకు ప్రాసెస్డ్ ఫుడ్డు తగ్గించడం, హానికర అలవాట్లు(ఫోను స్క్రీన్ తగ్గించడం), నేచర్, ఆటలు అలవర్చడం, ఎక్కువ సాల్టు ఉన్న పదార్థాలు తినడం వలన పిల్లల్లో బరువు పెరిగి, జీర్ణకోస సమస్యలు ఏర్పడుతున్న కారణంగా తల్లులతోపాటు తండ్రులకు కూడా ఈ విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారులు ,వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుకుంపేట హైస్కూల్ లో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 9** --రుచికరమైన, నాణ్యత కలిగిన భోజనాన్ని విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందిస్తుందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల అన్నారు.
హుకుంపేట హైస్కూల్ లో మధ్యాహ్న భోజన పథకాన్నిగురువారం ఆకస్మిక తనిఖీ చేసారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి విద్య, వైద్యంపై దృష్టి సారించిందని, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ సారథ్యంలో విద్యార్థుల స్కూల్, యూనిఫామ్స్, బ్యాగ్స్, పుస్తకాలు, బూట్లు మంచి నాణ్యత కలిగినవి అందిస్తున్నారని తెలిపారు. మంచి వాతావరణంలో పాఠశాలలను నడిపిస్తూ అధునాతన టెక్నాలజీ వినియోగిస్తూ విద్యా బోధన చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన తల్లికి వందనం ఒకే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా సరే ప్రతి ఒక్క విద్యార్థికి 14 వేల రూపాయలు తల్లుల ఖాతాకి, వెయ్యి రూపాయలు స్కూల్ ఖాతాకి జమ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యంతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందిస్తస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని గుర్తు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పిల్లలకు అందించే ఆహార వివరాలు, విద్యార్థులు అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ ఎ.ఆర్.కే.డి తులసీదాస్, హెచ్.ఎం మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు దుద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ, పెండ్యాల రామకృష్ణ, కురుకూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక ప్రమాణాలతో గోదావరి రివర్ ఫ్రంట్ పనులు

### అధికారులతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమీక్ష



**రాజమహేంద్రవరం ,పెన్ పవర్ ఏప్రిల్ 9:**గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మాణంలో రాజీ లేకుండా సాంకేతిక ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తున్నామని, పనులు నాణ్యతతో జరుగుతున్నాయని
ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ , టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, పబ్లిక్ హెల్త్, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల సమన్వయంతో విస్తృత స్థాయి చర్యలు చేపట్టాలన్నారు. రివర్ ఫ్రంట్ పనుల బలాన్ని నిర్ధారించేందుకు ఇరిగేషన్ శాఖ సర్టిఫికేషన్ తీసుకుంటామని తెలిపారు. పుష్కరాలలో భక్తుల రద్దీని నియంత్రించేందుకు రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్ అమలు చేస్తామన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పుష్కరాల రేవు లో టైల్ క్వాలిటీపై స్పందిస్తూ, జారిపడకుండా గ్రూవ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. వర్షాకాలంలో మేజర్ డ్రైన్స్ డీ-సిల్టింగ్‌తో పాటు బాటిల్ నెక్స్ తొలగించే చర్యలు తీసుకుంటున్నామన్నారు.
హైటెక్ బస్ స్టాండ్ వద్ద రూ. 3.7 కోట్లతో మేజర్ డ్రైన్ పనులు ప్రారంభిస్తున్నామని ఈ ప్రాంతం ముంపు సమస్య తొలగతుం దన్నారు. విఎల్ పూరం, తిలక్ రోడ్, డీమార్ట్ వెనుక ప్రాంతాల్లో డ్రైనేజీ విస్తరణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు.నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ, మేజర్, మైనర్ డ్రైనేజీల్లో డీ సిల్టేషన్ పనులు చేపడతామన్నారు. శానిటేషన్, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరు స్తున్నమన్నారు. నల్లా ఛానల్ వద్ద డబుల్ లైన్ సిస్టమ్ ప్రతిపాదనపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

## ప్రతి గ్రామంలో ఒక పారిశ్రామికవేత్త లక్ష్యం



- కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఏప్రిల్ 9** :మహిళలు ఆర్థిక సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా వార్షిక రుణ, జీవనోపాధి కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడం, ప్రతి గ్రామంలో కనీసం ఒక పారిశ్రామికవేత్తను సృష్టించడం, విద్యార్థుల్లో గ్రహణ శక్తి పెంచేలా బోధన పద్ధతులను అభివృద్ధి చేయడంలో ప్రతి మహిళా సభ్యురాలు ప్రాధాన్యంగా తీసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గురువారం స్థానిక సైన్స్ పార్క్ సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో 2026-27 వార్షిక రుణ జీవనోపాధి కార్యాచరణ ప్రణాళిక తయారీపై శిక్షణ, మండల సమాఖ్య ల సమీక్ష, తయారీలో ఎదురయ్యే సవాళ్లు-- పరిష్కారాలపై చర్చ, బ్యాంకింగ్ రంగం 2025-26 పురోగతి తో పాటు 2026-27 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన, ప్రతి మండలానికి ఒక పారిశ్రామికవేత్తను సృష్టించే లక్ష్యం, కింద 500 యూనిట్ల స్థాపనకు బ్యాంకు మద్దతు , జి ఎస్ ఎల్ విద్యా బోధన పద్ధతులు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందికి రామకృష్ణ పెరవళి, ,ఆశాలత కమ్యూనిటీ కోర్డినేటర్,శ్రీనివాస్ కలెక్టర్ జ్ఞాపికలు అంద జేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బోధన విధానాల్లో మార్పులు అవసరమని, ప్రభుత్వం అమలు చేస్తున్న జి ఎస్ ఎల్ ద్వారా 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల్లో కాన్సెప్చువల్ అండర్‌స్టాండింగ్ పెంపొందించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వివరించారు. చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాల్లో కూడా కొంత వెనుకబాటు ఉందని పేర్కొన్నారు.
విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సృజనాత్మక బోధన పద్ధతులు, ప్రోత్సాహక వాతావరణం కల్పించడం అత్యవసరమని అన్నారు. ఏ సి ఎల్ పి తయారీలో ఎదురయ్యే సవాళ్లు, బ్యాంకింగ్ రంగంలో 2025-26 పురోగతి, 2026-27 కార్యాచరణ ప్రణాళికపై సమగ్రంగా చర్చించాలని సూచించారు. పీఎం ఈ జి పి, పీఎం ఎఫ్ ఎం ఇ 500 యూనిట్ల స్థాపనకు బ్యాంకుల మద్దతు అవసరాన్ని వివరించారు. మండల సమాఖ్యల ప్రదర్శనల సమీక్ష, డి ఆర్ డి ఏ సిబ్బందికి శిక్షణ పై కూడా దృష్టి పెట్టాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. సత్యం నాయుడు, జిల్లా పాఠశాల విద్యాధికారి కే. వాసుదేవరావు, ఎస్ఎస్ఏ పి.డి ఎస్. సుభాషిని, లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.వి. ప్రసాద్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణ కుమారి' జిల్లా సమాఖ్య కార్యదర్శి డొక్కు లక్ష్మి పార్వతి , కోశాధికారి షేక్ ఫాతిమా, జిల్లా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయ సంఘాల మహిళలు, డి.ఆర్.డి.ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్‌లో 5 స్లీపర్ కోచ్ బస్సులు సీజ్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ , ఏప్రిల్ 9:** నిబంధనలు ఉల్లంఘించిన అంతర్రాష్ట్ర ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని, రెండు రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో 5 స్లీపర్ కోచ్ బస్సులు సీజ్ చేశామని రవాణా అధికారి ఆర్. సురేష్ తెలిపారు.
ప్రయాణీకుల భద్రతను ప్రమాదంలోకి నెట్టే విధంగా పలు ఉల్లంఘనలు జరిగాయని,బస్సుల్లో అక్రమ అదనపు డీజిల్ ట్యాంకులు ఏర్పాటు చేసినట్లు వెలుగు వచ్చాయన్నారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు (హ్యాచ్,డోర్)లను లగేజీతో మూసివేత, కొన్ని బస్సుల్లో వెనుక ఎమర్జెన్సీ డోర్ లేకపోవడం తనిఖీల్లో బయట పడ్డాన్నాయని తెలిపారు. సీజ్ చేసిన బస్సులు ఆర్టీఏ కార్యాలయంలో భద్రపరచేయమని, సుమారు రూ. 2.15 లక్షల పన్ను, అపరాధ రుసుము విధించామన్నారు.
తనిఖీలు నిరంతరం కొనసాగు తాయని జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ తెలిపారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర విద్యా సదస్సు ను జయప్రదం చేయండి :

✷ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ



**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 9:**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫేడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా 12 ఏప్రిల్ -2026 న పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం లో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు, విద్యార్థులు సమస్యలు పరిష్కారం కొరకు జరిగే రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు కు సంబందించిన కరపత్రాలు పోస్టర్స్ ను గంగవరం మండలం మోహనాపురం లో వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం యుటిఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి కే కృష్ణ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, విద్యార్థులు సమస్యలు పరిష్కారం కోసం ఉన్నతాధికారులకు పలుమార్లు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫేడరేషన్ రాష్ట్ర కమిటీ తరుపున ప్రాతినిధ్యం చేసినప్పటికీ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం జరగడం లేదు. ఈ నేపథ్యంలో గిరిజన ఉపాధ్యాయుల, విద్యార్థులు సమస్యలు మరోసారి ప్రభుత్వం దృష్టికి, గిరిజన సంక్షేమ శాఖ దృష్టికి తీసుకొని వెళ్లవలిసిన అవసరం ఉందని తెలిపారు. ఈ సదస్సు ను జయప్రదం చేయడానికి గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యా రంగా శ్రేయోభిలాషులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ వి వి సత్యనారాయణ యుటిఎఫ్ నాయకులు రాంబాబు, వెంకన్న దొర, బాబురావు తదితరులు ఉన్నారు

## గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఏజెన్సీ డీఈవో





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 9:**గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహణలో ఉన్న రికార్డులను ఆయన సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు నమోదు, బోధన సంబంధిత రికార్డులు, పాఠ్య ప్రణాళికలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.అలాగే ప్రస్తుతం జరుగుతున్న సెకండరీ అసెస్‌మెంట్--2 పరీక్షలను పరిశీలిస్తూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండాలని సూచించారు.పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా పాఠశాల సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్. పి నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 9:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను తూర్పుగోదావరి జిల్లా ఎస్. పి డి నరసింహ కిషోర్ పర్యవేక్షించారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఏప్రిల్ 10వ తేదీన జిల్లాలోని రాజానగరం లో ఉన్న నన్నయ యూనివర్సిటీ లో జరగబోయే స్నాతకోత్సవం లో పాల్గొననున్నారు . ఈ నేపథ్యంలో, పర్యటన సజావుగా కొనసాగేలా గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ఏరియాను, నన్నయ యూనివర్సిటీ లో స్నాతకోత్సవంలో జరగబోయే సభా మందిరమును తదితర ప్రాంతాలలో అధికారులు తీసుకున్న ముందస్తు భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అధికారులకు జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ దిశా నిర్దేశం చేశారు. నన్నయ యూనివర్సిటీలో ఉన్న లైబ్రరీని ఎస్పీ సందర్శించి పుస్తకాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ( ఏ .ఆర్.) ఎల్ .చెంచి రెడ్డి , సంబంధిత డీఎస్పీలు, ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# అడ్డతీగలలో సౌర విద్యుత్ యోజనకు శ్రీకారం. మండలంలో సోలార్ వెలుగులు...





**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్ 09:** అడ్డతీగల మండలంలో పీఎం సూర్యఘర్ యోజన కింద తొలి సోలార్ రూఫ్‌టాప్ యూనిట్‌ను ఎమ్మెల్యే మిరియాల. శిరీష దేవి ప్రారంభించారు. సినిమా హాల్ కాలనీలో వేమగిరి .అర్జున్ నివాసంపై ఏర్పాటు చేసిన యూనిట్‌ను ఎమ్మెల్యే శిరీష దేవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో మొదటి విడతలో 538 సర్వీసులు ఏర్పాటు చేసి సుమారు 1 మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి సాధించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు నెలకు రూ.200 చొప్పున సబ్సిడీ నేరుగా ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్న కుమారి, టిడిపి మండల అధ్యక్షుడు రమణారెడ్డి, బీర. బాలయోగి, గొర్లె. సాగర్, కూటమి నాయకులు ,కార్యకర్తలు ఎలక్ట్రికల్ ఈ.ఈ బి.వి రమణ, రంపచోడవరం రూరల్ ఏ.డి గోపాలకృష్ణ, అడ్డతీగల ఎలక్ట్రికల్ ఏఈ సుదర్శన్, అడ్డతీగల టౌన్ లైన్మెన్ సుబ్రమణ్యం, హెల్పర్ లోవరాజు ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జల ధార జల హారతి కార్యక్రమం



**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 9:** పెద్దసీతనపల్లి గ్రామంలో జల ధార జల హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రటరీ వి. క్రిష్ణమణి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ జయలక్ష్మి హాజరయ్యారు. 100 రోజుల జల ధార జల హారతి కార్యక్రమం భాగంగా మాట్లాడిన పంచాయతీ సెక్రటరీ క్రిష్ణమణి, పెద్దసీతనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దసీతనపల్లి, కొల్తూరు, కన్నయిగూడెం, కొండపల్లి, బొడ్రాయి గూడెం గ్రామాల్లో అవసరమైన ఇరిగేషన్ ప్రాజెక్టులను గుర్తించి తెలియజేస్తే, వాటిని ప్రభుత్వానికి ప్రతిపాదనల రూపంలో పంపిస్తామని తెలిపారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ జయలక్ష్మి మాట్లాడుతూ భూగర్భ జలాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, చిన్నప్పటి నుంచే పిల్లలకు నీటి విలువను తెలియజేయాలని సూచించారు. అలాగే పిల్లలు జంక్ ఫుడ్, ఐస్ పదార్థాలు, ప్లాస్టిక్‌లో నిల్వ చేసిన ఆహారాలను తీసుకోకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలని, అలాంటి వివాహాలు తల్లి మరియు శిశువుకు ప్రమాదకరమని వివరించారు. గ్రామంలో స్కూల్ డ్రాప్‌ఔట్ పిల్లలు లేకుండా చూడాలని కూడా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శీలం తమ్మయ్య, మడకం లక్ష్మయ్య, శ్యామల వెంకటేశ్వర్లు, మడకం సుబ్బారావు, పీసా గ్రామసభ కార్యదర్శి వంజం పొద్దయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ నవీన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, శ్యామల వినోద్, శ్యామల జోగారావు, శ్యామల అనిల్, మాజీ సర్పంచ్ మడివి అమ్మాజీ, మూట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గత వైసిపి ప్రభుత్వంలో మీ భూమి పై కన్నేశారు..

**మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.**





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 09:--** ప్రతీ గ్రామంలోనూ భూ వివాదాలకు గత వైసిపి ప్రభుత్వం తెరలేపిందని, తద్వారా భూమిపై మీ హక్కును జగన్మోహన్ రెడ్డి లాక్కునేందుకు ప్రయత్నం చేశాడని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం మండలం అచ్చుతాపురం రెవిన్యూ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా లబ్ధిదారులకు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ముందుగా పార్టీ శ్రేణులు నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘన స్వాగతం పలికారు. 36 లక్షల రూపాయల వ్యయం తో కూడిన వెల్ నెస్ సెంటర్ కు భూమి పూజ చేశారు. కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే నెహ్రూ ప్రారంభించారు.ఆస్తి ప్రజలది అయితే జగన్మోహన్ రెడ్డి బొమ్మ ముద్రించుకోవడం హాస్యాస్పదమన్నారు.

బావి భావితరాల వారు భూమిని త్రవ్వినప్పుడు ఆ భూమిలో జగన్మోహన్ రెడ్డి బొమ్మతో కూడిన రాతి పలకలు బయటపడే విధంగా జగన్మోహన్ రెడ్డి అత్యాశకు పోయాడని అందుకే ప్రజలు జగన్మోహన్ రెడ్డిని అసహ్యించుకున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.భవిష్యత్తు లో మీ భూమి హక్కు తారుమారు చేయలేని విధంగా అత్యంత పారదర్శకంగా అవినీతి లేకుండా కూటమి ప్రభుత్వం కొత్త పట్టాదార్ పాసు పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. మావిగాన్ తో మూడు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని , వైసిపి అధినేత అంటున్నాడని అమరావతి తో మొత్తం రాష్ట్రమంతా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ప్రజలు, దేశం మెచ్చిన అమరావతిని ఎవరు కదిలించలేరని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు కోనే గుండెపోటుతో మృతి

**పెన్ పవర్, ఉంగుటూరు । ఏప్రిల్ 09**
దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు, ఉంగుటూరు మండల మానవత సంస్థ అధ్యక్షుడు కైకరం గ్రామానికి చెందిన కోనే వీర వెంకట సత్యనారాయణ (45) గురువారం గుండెపోటుతో మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

గత రెండు దశాబ్దాలుగా దివ్యాంగుల సంక్షేమం కోసం ఆయన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రభుత్వ పథకాలు వికలాంగులకు సకాలంలో అందేలా కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు ఉత్తమ సేవా అవార్డులతో సత్కరించినట్లు తెలిపారు.

అలాగే మానవత సంస్థ అధ్యక్షుడిగా సేవలందిస్తూ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో మంచి పేరు సంపాదించారు.

అయన మృతికి మానవత సంస్థ సభ్యులు, దివ్యాంగ సంఘ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# రాజపూడి హైస్కూల్ లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 9:** జగంపేట మండలం రాజపూడి హైస్కూల్ ను గురువారం ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి దగ్గరుండి పిల్లలకు వడ్డన చేయించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా రాజపూడి హైస్కూల్ పరిశీలించడం జరిగిందని దీనికి ముఖ్య కారణం గతంలో స్కూల్లో సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు విద్యార్థులు ఇక్కడ భోజనం సరిగా ఉండటం లేదని నాకు కంప్లైంట్ చేయడంతో ఇక్కడ వంట చేసే వారు నా కార్యకర్తలైనా సరే తొలగించి కొత్తవారిని పెట్టడం జరిగిందని వారు ఏ విధంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారో అని పరిశీలించడం జరిగిందన్నారు. ఇక్కడ 540 మంది మధ్యాహ్న భోజనం చేస్తున్నారని ఒంటిపూట బడులు సందర్భంగా 240 మంది భోజనం చేశారన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి కావలసిన కంచాలను విద్యార్థులందరికీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు ఉప్పలపాటి బుల్లెబ్బు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, నండ్ల చిరంజీవి బత్తుల వెంకన్న, ముమ్మన దుర్గ, కందుల సత్యనారాయణ, పి అచ్చారావు హైస్కూల్ హెచ్ఎం కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు ప్రారంభం



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 9:** పిల్లల్లో మొబైల్, టివి వంటి స్క్రీన్ లను చూసే సమయాన్ని తగ్గించడం ఈ ఏడాది పోషణ్ పక్వాడ పక్షోత్సవాల ప్రధాన లక్ష్యమని సిడిపివో పూర్ణిమ అన్నారు. గురువారం జగంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిఎస్ఎన్ఎంఏ (ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్) గర్భిణీలకు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి మండలాల్లోని పీహెచ్సీలలో ప్రారంభించామన్నారు. తల్లి మహిళ శిశు పోషణ, మూడు సంవత్సరాల లోపు పిల్లల్లో మేధాభివృద్ధి, ఆట ఆధారిత విద్య, పిల్లల్లో స్క్రీన్ టైం తగ్గించేందుకు గాను తల్లిదండ్రులు మరియు సమాజం పాత్ర, అంగన్వాడీ కోసం సమాజ మద్దతు సమీకరణ, పిల్లలకు ప్రాసెస్డ్ ఫుడ్డు తగ్గించడం, హానికర అలవాట్లు(ఫోను స్క్రీన్ తగ్గించడం), నేచర్, ఆటలు అలవర్చడం, ఎక్కువ సాల్టు ఉన్న పదార్థాలు తినడం వలన పిల్లల్లో బరువు పెరిగి, జీర్ణకోస సమస్యలు ఏర్పడుతున్న కారణంగా తల్లులతోపాటు తండ్రులకు కూడా ఈ విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజపూడి పీహెచ్సీ డాక్టర్ ఎన్.పూజ, పీహెచ్ ఎన్ లక్ష్మి కాంతం, సూపరవైజర్ అమ్మాజి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించినమాజీ ఎమ్మెల్యే చంటిబాబు.



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 09:--** రంప ఎర్రం పాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు పరామర్శించి ఓదార్చారు.చిరు సహాయంగా నావంతు చెరో 10,000/- ఇద్దరికీ 20,000 అందజేసి ఆర్థిక సహాయం చేసి అధైర్య పడద్దని మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు.ఈయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు రంపఎర్రంపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ తొట్ట సత్యనారాయణ, దొడ్డ విజయభాస్కరరావు, గోకవరం మండల వ్యవసాయ సలహా కమిటీ మాజీ సభ్యులు కశిరెడ్డి సతీష్,బత్తిన రామస్వామి,నరుకుల వెంకటేశ్వర రావు, పాటి సత్తిబాబు, పాలిక కుమార్, నక్క శ్రీకాంత్ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## గ్రామ స్థాయిలో బిజెపి బలోపేతానికి పార్టీ క్యాడర్ పని చేయాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 9**
గ్రామ స్థాయిలో బిజెపి మరింత బలోపేతానికి పార్టీ క్యాడర్ సంకల్పంతో పని చేయాలని, నాయకులుగా తమ సామర్థ్యాన్ని పెంచుకోవాలని, రానున్న స్థానిక ఎన్నికలలో జిల్లాలో బిజెపి నాయకులను ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దడమే ధ్యేయమని పార్టీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జాతీయ నాయకులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ. జనతా వారధి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన జిల్లాలోని మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది. ఇటీవల జరిగిన పార్టీ ప్రశిక్షణ తరగతులు, జనతా వారథి, మన ఊరు – మన జెండా కార్యక్రమాల" పై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. రానున్న డా" బి.ఆర్ అంబేద్కర్ జయంతి, స్త్రీ శక్తి, ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు.

పార్టీ జోనల్ ఇంచార్జ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత నిర్మాణ బలంతో లక్ష్యాలను చేరుకోవచ్చని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం. శివరామకృ ష్ణంరాజు, శెట్టిపల్లి శివనాగరాజు, మద్దిపాటి రజిని, ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు తగరం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంత కుమార్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కందికొండ రమేష్, తనుబుద్ధి భాస్కర్, రంగినీడి గంగాధర్, గారపాటి మంగతాయారు, జిల్లా కార్యదర్శులు బూరుగుపల్లి శివరామక్రిష్ణ, గెల్లా శ్రీను, పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు యు టి ఎఫ్ మండలశాఖ రూ 40,000/- సహాయం అందజేత



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 09:--** సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలకు గోకవరం మండల యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నడుం బిగించింది ఇటీవల అగ్ని ప్రమాదంలో గురై రెండు కుటుంబాల నిరాశ్రయులయడంతో వారికి తన ఆర్థిక సహాయాన్ని అందించి సేవా దాతృత్వాన్ని చాటుకున్నారు.దీనికి సంబంధించి మండల యూటీఎఫ్ అధ్యక్షులు పంతం త్రిమూర్తులు ఆధ్వర్యంలోని రంపయర్రంపాలెం గ్రామం గంగాభవాని నగర్ లో నివాసం ఉంటున్న కుంజాల రఘుపతి,కుటేటి దుర్గారావు లకు చెందిన రెండు తాటాకిల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి, ఈ విషయం తెలుసుకుని గోకవరం యూ టీ ఎఫ్ మండల ఉపాధ్యాయులందరూ వారి కుటుంబానికి అండగా నిలిచారు. వారికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం అందించారు. రూ 40,000/-వేలు ఆర్థిక సాయం అందించారు. యూటీఎఫ్ యొక్క సామాజిక స్పృహలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు చేస్తామని సమాజం లో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మా కర్తవ్యమని మండల యూటీఎఫ్ అధ్యక్షులు పంతం త్రిమూర్తులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల మాజీ అధ్యక్షులు వేమన వెంకట రమణ గారు, ప్రేమ్ కుమార్,గాంధీ,హరనాథ్, జిల్లా కార్యదర్శి నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి పి వి ఎస్ వి ప్రసాద్,ఎమ్ పార్ధ,యు సుబ్రహ్మణ్యం,ఎస్ విశ్వనాథ్, దేవి సెంటర్ హెచ్ ఎమ్ పి. నాగేశ్వర రావు, ఎమ్ వల్లభ, టి. నాగేశ్వరావు బి. నవీన్ పాల్గొన్నారు. విరాళాలు అందించిన యూటీఎఫ్ గోకవరం మండల ఉపాధ్యాయులు అందరికి ధన్యవాదములు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

